ఖానాపురంలో మాట్లాడుతున్న మోడెం మల్లేశం

కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి

ఖానాపురం, నవంబర్ 17: అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం అన్నారు. మండలకేంద్రంలోని శ్రీనివాస రైస్‌మిల్ వద్ద ఆదివారం సంఘం సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అనేక మంది అసంఘటిత రంగంలో పని చేస్తున్నారని, వారందరికీ కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికవర్గం గతేడాది చేసుకున్న ఒప్పందం గడువు డిసెంబర్ 22తో ముగియనుందని, నూతన ఒప్పందంలో కార్మికులకు 50 శాతం వేతనాలు పెంచేలా తీర్మానాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పోచన్న, పుల్లన్న, వెంకటేశ్వర్లు, కొమురయ్య, రాజు, శ్రీను, యాకూబ్, రమేశ్, యాకయ్య, రాణి, మంగమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బిర్రు మహేందర్

'మహాసభను జయప్రదం చేయాలి'

గీసుగొండ, నవంబర్ 17: ధర్మయుద్ధ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకుడు బిర్ర మహేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని కోనాయిమాకులలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి నాలుగు నెలలు కావొస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఏబీసీడీ వర్గీకరణ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఆ దిశగా ఎలాంటి కార్యాచరణ చేపట్టకుండా రాష్ట్రంలోని మాదిగలను మోసం చేశాడని ధ్వజమెత్తారు. డిసెంబర్ 21న హైదరాబాద్‌లో జరగనున్న ధర్మయుద్ధ మహాసభతో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుదామని స్పష్టం చేశారు. సీఎం మాదిగలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుముల పూర్ణయ్య, నాయకులు రాజశేఖర్, నాగరాజు, దామోదర్, బాలకృష్ణ, శ్యామ్‌ప్రసాద్, అనిల్, శ్రీరామ్ పాల్గొన్నారు.

'ఫిజికల్ ఫిట్‌నెస్ గ్రూప్' వార్షికోత్సవం

పర్వతగిరి, నవంబర్ 17: మండలకేంద్రంలో ఫిజికల్ ఫిట్‌నెస్ గ్రూప్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. నిత్యం ఎక్సర్‌సైజ్‌కు హాజరయ్యే వారిని, కోచ్‌లను సత్కరించారు. పర్వతగిరికి చెందిన సత్యసాయి ట్రేడర్స్ ప్రొప్రైటర్ చిదురాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో గ్రూపు సభ్యులందరికీ కానుకలు అందజేశారు. కార్యక్రమంలో గ్రూప్ సీనియర్ సభ్యుడు చింతకుంట్ల సోమేశ్వర్, అక్కల రమేశ్, ఎస్ వెంకన్న, గోపాల్, శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఆర్ జనార్దన్, వసుంధర, భాస్కర్, సుధీర్, మధుకర్ రెడ్డి, బాలకృష్ణ, ఏ జనార్దన్, హరి, లచ్చిరాం, కుమార్ పాల్గొన్నారు.

కవి నెల్లుట్ల రమాదేవికి అవార్డు

రమాదేవికి అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

పోచమ్మమైదాన్, నవంబర్ 17: ఓరుగల్లుకు చెందిన ప్రముఖ కవి, రచయిత్రి రమాదేవికి ఎక్సరే అవార్డుతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఆదివారం జరిగిన ఎక్సరే 43వ వార్షికోత్సవంలో ఉత్తమ కవితల విభాగంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ మంగారి రాజేందర్ (జింబో), రచయిత మొండెపు ప్రసాద్ చేతులమీదుగా ఆమె అవార్డు అందుకున్నారు.

అన్నదాతల అగచాట్లు

- అర్థం లేని రూల్స్‌తో రైతుల అవస్థలు
- ధాన్యం కాంటాల కోసం ఎదురుచూపు
- ప్రభుత్వ నిబంధనలపై అసహనం

వర్ధన్నపేట, నవంబర్ 17: ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు అన్నదాతలు అగచాట్లు పడుతున్నారు. మద్దతు ధరతోపాటు రూ. 500 బోనస్ కూడా ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడంతో రైతులు ఈ వానకాలంలో ఎక్కువగా సన్న రకం సాగు చేశారు. నెల రోజుల క్రితమే వరి కోతలు ప్రారంభమైనా నాలుగు రోజుల క్రితం కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యాన్ని తాలు లేకుండా మరోసారి తూర్పార పడితేనే కాంటా వేస్తామని రూల్స్ పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. దీంతో కుటుంబ సమేతంగా వచ్చి కూలీలకు డబ్బులు చెల్లిస్తూ మరోసారి ధాన్యాన్ని శుభ్రం చేసే పనిలో నిమగ్నమవుతున్నారు. దీనికి తోడు కేంద్రాలకు కేటాయించిన మిల్లుల యజమానులు కూడా బస్తాలను వెనువెంటనే దిగుమతి చేసుకోకపోవడంతో రోజుల తరబడి లారీలు మిల్లుల వద్దే పడిగాపులు కాస్తున్నాయి. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు సరైన సహకారం అందించకపోవడంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారు. వర్ధన్నపేట పట్టణానికి చెందిన కొనుగోలు కేంద్రాన్ని ఫిరంగిగడ్డ వద్ద జఫర్‌గఢ్‌లో ఏర్పాటు చేశారు. కానీ, గన్నీ సంచులు అక్కడ లేవు. దీంతో గిడ్డంగి నుంచి గన్నీ సంచులను తెచ్చుకోవాలని రైతులకు సూచిస్తున్నారు. చేసేదేమీ లేక రైతులే స్వయంగా వెళ్లి సంచులు తెచ్చుకుంటున్నారు. ఆరబెట్టడం, తూర్పార బట్టడం, ఏఈవోలు ధాన్యాన్ని పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేస్తామని చెబుతుండడంతో భరించలేక రైతులు ప్రైవేట్ వ్యక్తులకే ధాన్యాన్ని విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు. లేని నిబంధనలు తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ తీరుపై అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్‌తో శుభ్రం చేస్తున్న రైతులు

ధాన్యం నాణ్యతను పరిశీలిస్తున్న ఏఈవో

గన్నీ సంచులు తీసుకొస్తున్న రైతు

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

గిర్మాజీపేట, నవంబర్ 17: జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను ఆదివారం కలెక్టర్ సత్యశారద పరిశీలించారు. గదులు, వైద్యం, ఇతర సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపం పక్కన ఉన్న అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 28 పరీక్షా కేంద్రాల్లో మొదటి పేపర్‌కు ఉదయం 10,913 అభ్యర్థులకు 5,513 మంది, మధ్యాహ్నం పేపర్‌కు 10,913 మందికి 5,489 మంది హాజరయ్యారు. కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, పరీక్షల కో ఆర్డినేటర్ బత్తిని చంద్రమౌళి, సహాయ రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ సురేశ్‌బాబు, జిల్లా బయోమెట్రిక్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్ పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణిని పాలనా పరమైన కారణాలతో రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్యశారద తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నేడు ఫిర్యాదులు అందించేందుకు కలెక్టరేట్‌కు రావొద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.

నేడు ఇందిరా మహిళా శక్తి మేళా

ఖిలావరంగల్: హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఇందిరా మహిళా శక్తి మేళాను సోమవారం ఉదయం 11 గంటలకు మంత్రి కొండా సురేఖ ప్రారంభిస్తారని కలెక్టర్ సత్యశారద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల చేనేత వస్త్రాలు, వివిధ రకాల సౌందర్య ఉత్పత్తులు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. అలాగే, పసుపు, మసాలా ఉత్పత్తులు, మహిళల వస్త్రాలపై కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్, కొబ్బరి, పల్లీలు, నువ్వులు, సన్‌ఫ్లవర్ స్వచ్ఛమైన నూనె, వివాహ, గృహ ప్రవేశాలకు అవసరమయ్యే కుండలు కూడా అందుబాటులో ఉంటాయని వివరించారు. మహిళా స్వశక్తి సంఘాల సభ్యులతో తయారయ్యే విభిన్న ఉత్పత్తులను తెలుసుకునే గొప్ప అవకాశం నేడు కలుగనుందన్నారు. ప్రజలందరూ మేళాను సందర్శించి నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేసి చేనేత పరిశ్రమతోపాటు సౌందర్య ఉత్పత్తులను ఆదరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

'పెంచిన కూలి రేట్లు అమలు చేయాలి'

నర్సంపేట, నవంబర్ 1: పెంచిన హమాలీ కూలి రేట్లను వెంటనే అమలు చేయాలని సివిల్ సప్లయ్ హమాలీ కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సివిల్ సప్లయ్ గోదాం ఆవరణలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రెండేళ్లకోసారి హమాలీల చార్జీలను పెంచాల్సిన ప్రభుత్వాలు కార్మికులను శ్రమ దోపిడీ చేస్తున్నాయని దుయ్యబట్టారు. నూతన రేట్ల ఒప్పందం ప్రకారం తక్షణమే స్వీట్ బాక్స్, ఇన్సూరెన్స్ సౌకర్యం, జత బట్టలు అందించాలని డిమాండ్ చేశారు.

పార్కు ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా రాజశేఖర్

గీసుగొండ, నవంబర్ 17: కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా మాలోత్ రాజశేఖర్ నియమితులయ్యారు. కార్యదర్శిగా సందీప్, కోశాధికారిగా చంద్రకళ, సలహాదారుడిగా రమ్య, సభ్యులుగా అఖిల్, ప్రశాంత్ ఎన్నికయ్యారు. త్వరలో పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డిని కలిసి తమ సమస్యలు విన్నవించుకుంటామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

కరీమాబాద్, నవంబర్ 17: నగరంలోని శంభునిపేటలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. శంభునిపేటలో ఆటో, కారు ఎదురెదురుగా వచ్చి తప్పించబోయారు. దీంతో రోడ్డుపై ఉన్న ద్విచక్ర వాహనాలను కారు ఢీకొట్టింది. పలు బైక్‌లు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు.

విద్యుదాఘాతంతో కార్యాలయం దగ్ధం

నర్సంపేట, నవంబర్ 17: పట్టణంలోని ఖానాపురం రోడ్డులో ఉన్న ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి కార్యాలయంలో ఆదివారం రాత్రి ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు వచ్చి మంటలను అదుపు చేశారని రామస్వామి పేర్కొన్నారు.

విజయోత్సవ సభ కాదు.. దోపిడీ పాలన

- హామీలు నెరవేర్చని సభను అడ్డుకుంటాం
- డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్

కరీమాబాద్, నవంబర్ 17: కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చకుండా విజయోత్సవ సభ నిర్వహిస్తామనడం విడ్డూరంగా ఉందని, హామీలను మరిచి చేస్తున్న సభను అడ్డుకుంటామని డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ హెచ్చరించారు. ఆదివారం ఆమె చింతల్‌లో బీఆర్ఎస్ నేతలతో కలిసి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, మహిళలకు రూ. 2500 ఇప్పటికీ అమలు కాలేదన్నారు. రూ. 4 వేల పింఛన్ పెంపు ఏమైందని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ మోసాలు చాలా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ మోసాలు ప్రజలకు అర్థమయ్యాయని, బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. కాంగ్రెస్ సర్కార్ కుల, చేతి వృత్తులకు అన్యాయం చేసిందన్నారు. నగర అభివృద్ధికి సైతం నిధులను కేటాయించలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఏడాదిలోనే విసుగు చెందారన్నారు. అందుకే మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం'

చెన్నారావుపేట, నవంబర్ 17: ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య అన్నారు. మండలకేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ చెన్నారావుపేట, నెక్కొండ, పర్వతగిరి మండలాల ఏరియా మహాసభను శారద, పరికి మధుకర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశంలో విద్య, వైద్యం, ఉపాధిపై దృష్టి పెట్టకుండా ప్రజలపై భారం మోపేలా నిత్యావసరాల ధరలను పెంచిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తున్నా హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు, సమ్మయ్య, కుమారస్వామి, స్వామి, భూపాల్‌రెడ్డి, నరేశ్, ఐలయ్య, రవి, యాకూబ్, సదయ్య, నర్సమ్మ, జనార్దన్, అమరేందర్, సతీశ్, అశోక్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం కార్యకర్తలు

ఎమ్మెల్యేను కలిసిన ముంపు బాధిత రైతులు

ఎమ్మెల్యేతో ముంపు బాధిత రైతులు

పర్వతగిరి, నవంబర్ 17: మండలంలోని పెద్ద చెరువు రిజర్వాయర్ ముంపు బాధిత దళిత రైతులు ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి తమ సమస్యను విన్నవించారు. మూడేళ్లుగా తమ పంట పొలాలు రిజర్వాయర్ నీటిలో మునిగాయని, ఇప్పటికీ ఐదు పంటలు నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని, ఐదు పంటలకు పరిహారం ఇప్పించి, శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, బాధిత రైతులు బొట్ల వీరస్వామి, సింగారపు రమేశ్, బొట్ల కనకరాజు, బొట్ల పెద్ద వెంకన్న, బొట్ల భాస్కర్, దేవేందర్, దర్గాస్వామి తదితరులు ఉన్నారు.

యువకుడికి తీవ్ర గాయాలు

పర్వతగిరి, నవంబర్ 17: కొంకపాక క్రాస్‌రోడ్ శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను బైక్‌పై వెళ్తున్న బీహార్‌కు చెందిన రోహిత్‌కుమార్ ఆదివారం రాత్రి ఢీకొట్టి గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే అతడిని అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. రోహిత్‌కుమార్ వరంగల్ నగరంలో ఉంటూ కల్లెడలో టైల్స్ వేసే పనికి వచ్చాడు. పని ముగించుకుని తిరిగి వరంగల్‌కు వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది.

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

వర్ధన్నపేట, నవంబర్ 17: వరంగల్‌లో ఈ నెల 21న నిర్వహించనున్న ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని మత్స్య పారిశ్రామిక సంఘం చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య పిలుపునిచ్చారు. దమ్మన్నపేటలో ఆదివారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చిరబోచిన రాజు, నూనె యాదయ్య, ఆళ్ల చిన్న కొమురయ్య, చొప్పరి నర్సయ్య, నూనె అశోక్, చొప్పరి అశోక్, యాదయ్య, సోమయ్య, ప్రభాకర్, సారయ్య, ఆకుల రవి పాల్గొన్నారు.

'రాష్ట్రంలో సంక్షోభంలో విద్యారంగం'

కరీమాబాద్, నవంబర్ 17: తెలంగాణలో విద్యారంగం సంక్షోభంలో ఉందని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. రంగశాయిపేటలో ఆదివారం టీపీటీఎఫ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కామన్ పాఠశాల విద్యావిధానం అమలు చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాల భారాన్ని తగ్గించాలన్నారు. విద్యాలయాల్లోని సమస్యలను పరిష్కరించాలన్నారు.

మాట్లాడుతున్న టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగేశ్వర్

ఆలయంలో వరుస చోరీలు

- హుండీని ఎత్తుకెళ్లిన దుండగులు
- గతంలోనూ వెండి చెంబులు, సామగ్రి అపహరణ
- సిబ్బంది వైఫల్యంపై విమర్శలు

గిర్మాజీపేట, నవంబర్ 17: బట్టలబజార్ బాలానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీ చోరీకి గురైన ఘటన ఆదివారం వెలుగుచూసింది. కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం రాత్రి ఆలయ ఇన్‌చార్జి ఈవో ఎన్ వెంకట్రావ్ ఆధ్వర్యంలో వంశపారపర్య చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు, అర్చకులు, భక్తుల కోలాహలం మధ్య స్వామివారి రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కానుకలు సమర్పించుకునేందుకు నిర్వాహకులు రెండు హుండీలు ఏర్పాటు చేశారు. అనంతరం ఎవరి ఇండ్లలోకి వారు వెళ్లిపోయారు. అర్ధరాత్రి తర్వాత ఒక హుండీని గుర్తుతెలియని వ్యక్తి అపహరించి, అందులోని డబ్బులను తీసుకొని ఖాళీ హుండీని ఆలయంలోని నాగదేవత విగ్రహం వద్ద వదిలివేసి వెళ్లిపోయాడు. ఆదివారం గమనించిన సిబ్బంది మట్టెవాడ పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి సీసీ ఫుటేజీల ఆధారణంగా విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా.. నగరం నడిబొడ్డున ఉన్న వేంకటేశ్వరాలయంలో గతంలో వెండి చెంబులు, పలు సామగ్రి చోరీకి గురయ్యాయి. ఇందులో ఆలయ సిబ్బంది చేతివాటం ఉందని అప్పట్లో స్థానికులు బాహాటంగానే చర్చించుకున్నారు. మళ్లీ అదే ఆలయంలో హుండీ చోరీకి గురికావడం విమర్శలకు తావిస్తోంది. నైట్ వాచ్‌మన్ ఉన్నా చోరీలు జరుగుతుండడంపై స్థానికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

వ్యాసరచన పోటీలను పర్యవేక్షిస్తున్న ఎంఈవో

పోచమ్మమైదాన్, నవంబర్ 17: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని వినియోగించుకున్నప్పుడే విద్యార్థులు భవిష్యత్‌లో రాణిస్తారని జిల్లా గ్రంథాలయ సంస్థ వరంగల్ ఇన్‌చార్జి కె.శశిజాదేవి, వరంగల్ ఎంఈవో గంప అశోక్‌కుమార్ అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉన్నత పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాల్లో వైద్యం, సైన్స్, ఆర్థిక, సామాజిక, సాహిత్య ఇతర విభాగాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ పుస్తకాలను అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే, మనో వికాసం, ఆలోచన శక్తిని పెంచేందుకు పుస్తకాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ దయ్యాల శ్రీధరాచార్యులు, లైబ్రేరియన్లు ఎం.చిన్నబాబు, రాంచందర్, పద్మారావు, సిబ్బంది లలిత, రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా, సోమవారం ఉదయం 10.30 గంటలకు 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు, మధ్యాహ్నం 1.30 గంటలకు కవి సమ్మేళనం ఉంటుందని ఆయన వెల్లడించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట: దొంతి

ఖానాపురం, నవంబర్ 17: ముస్లిం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మనుబోతులగడ్డలో దాతలు, గ్రామస్తుల సహకారంలో ముస్లింలు నిర్మించుకున్న మసీదు ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అల్లా దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించారు. మసీదు ప్రహరీ నిర్మాణానికి తనవంతు సాయంగా సీడీఎఫ్ నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, మసీదు పెద్దలు కమాలుద్దీన్, ఇమామ్ సాబ్, అన్వర్, మహబూబ్ పాషా, కరీం పాషా, యాకూబ్‌పాషా, జాటోత్ నర్సింహ, రాములు, రాజు, రాజకొమురయ్య, అశోక్, వర్దయ్య, శ్రీను పాల్గొన్నారు.

బల్దియా గ్రీవెన్స్ రద్దు

వరంగల్, నబంబర్ 17: వరంగల్‌లోని కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనతో తెలిపారు. పరిపాలనా పరమైన కారణాలతో గ్రీవెన్స్‌ను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు రావొద్దని కోరారు.

sf | సుందరం హోమ్

నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
కార్పొరేట్ ఆఫీస్: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014, ఫోన్: 044-2851 5267.
శాఖ కార్యాలయం: 1వ అంతస్తు, ''కండకట్ల గేట్‌వే'', KUC క్రాస్ రోడ్, నయీమ్ నగర్, హన్మకొండ, వరంగల్-506009. ఫోన్: 0870-2441244

అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించి **సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారి **29-07-2024** తేదీగల ఒక డిమాండ్ నోటీసు జారీ చేసి, నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీతను మరియు సహ-రుణగ్రహీతలను కోరియున్నారు.
నిర్దేశిత సమయంలోగా రుణగ్రహీత(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టపు సెక్షన్ 13(4) క్రింద కలిగిన అధికారాలు వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని ఉన్నారు.
30/12/2024న 14.30 గంటల వరకు ప్రజల నుండి సీల్డ్ బిడ్లు కోరుతూ ఎటువంటి ఆవలంబన లేకుండా **''ఎలా ఉన్నది అలా'' మరియు ''ఏది ఉంటే అది''** నిబంధనపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 & 9 క్రింద దిగువ పట్టికలో పూర్తిగా వివరించబడిన ఆస్తి అమ్మబడునని ఇందుమూలముగా ప్రజలకు తెలియచేయడమైనది. వేలం అమ్మకంలో పాల్గొనదలచిన వారు తమ బిడ్లను దిగువ సంతకందారుకు **30/12/2024**, 14.30 గంటల వరకు లేదా ఆలోగా ఆఫర్ ఫర్ సేల్ ఆఫ్ అస్సెట్స్ A/c. **శ్రీ నాగరాజు ఓడెల** అని పైన వ్రాసి సీల్డ్ కవర్లలో ఆథరైజ్డ్ ఆఫీసర్, సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం.23, 2వ అంతస్తు, క్యాథడ్రల్ గార్డెన్ రోడ్, నుంగంబాక్కం, చెన్నై-600034కు అడ్రస్ చేసి KYC డాక్యుమెంట్లతో RPAD ద్వారా/స్వయంగా పంపవలెను. లోన్ అకౌంట్ నెం.**WGL20220077**, **శ్రీ నాగరాజు ఓడెల** కొరకు బయానాగా రిమార్క్‌తో అకౌంట్ పేరు: సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, అకౌంట్ నెం.00040350000905, బ్యాంక్ పేరు: HDFC బ్యాంక్ లిమిటెడ్, ITC సెంటర్-అన్నాసాలాయ్, చెన్నై-600002, A/c- కరెంట్ అకౌంట్, IFSC కోడ్-HDFC0000004కు చెల్లించిన RTGS వివరాలతో లేదా బయానా మొత్తం కొరకు సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డిడి ద్వారా బిడ్లు సపోర్ట్ చేయబడతాయి. **